శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





# కనులపండుగగా తెప్పోత్సవం

**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం కనులపండుగగా తెప్పోత్సవం జరిగింది. కొండ దిగువున కోనేటిలో బాణాసంచాల మధ్య జయజయదానాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి తెప్పలో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈ తెప్పోత్సవానికి ఉభయకర్తలుగా మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పి.టి.జగన్నాథ్ దంపతులు వ్యవహరించారు. కాగా ఆదివారం అర్ధరాత్రి తర్వాత శ్రీవారి గరుడోత్సవం అత్యంత వైభవంగా కొండబిట్రగుంట, పాతబిట్రగుంట పురవీధుల్లో కొనసాగింది. గరుడోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గరుడోత్సవానికి ముందు జరిగిన ప్రత్యేక పూజల్లో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు సాకేత్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆయనతో పాటు శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణ, మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు,వైసిపి నాయకులు కర్తం సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**కొండబిట్రగుంటలో నేడు...**

కొండబిట్రగుంట శ్రీ ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్నుడి కళ్యాణం మంగళవారం అత్యంత వైభవంగా జరగనున్నది. కళ్యాణం అనంతరం రథోత్సవం, అలకలతోపు, అశ్వవాహన గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు తెలిపారు.కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ వైభోగం



**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు..... మంగళ వాయిద్యాలు..... వేదమంత్రోచ్చరణ మధ్య శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రుక్మిణి సత్యభామా సమేతుడైన శ్రీవేణుగోపాలస్వామి వారు వధువరులుగా కళ్యాణ వేదికపైన ఉండగా అర్చకులు అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. ఉభయకర్తలుగా పెనాక సుందరరామిరెడ్డి కుమారులు, పెనాక భాస్కర్‌రెడ్డి, పెనాక సుధాకర్‌రెడ్డి, పెనాక ప్రభాకర్‌రెడ్డి పెనాక శ్రీనివాసులురెడ్డి, పెనాక బలరామిరెడ్డి వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.రాత్రికి గజవాహనోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు గజవాహనోత్సవంలో స్వామి వారిని దర్శించుకొని తరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి



**కావలి, మార్చి 5 ప్రభాతవార్త** జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్ని పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ పాటుపడాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎవరికి కేటాయించిన విధుల్ని వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి ఫిర్యాదులు చోటుచేసుకోకుండా పారదర్శకంగా చిత్తశుద్ధితో ఎన్నికల నిర్వహణను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఎఇఆర్‌వోలు, ఎంసిసి టీమ్ సెక్టార్ ఆఫీసర్స్, ఫైయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ప్రజా ధనాన్ని అక్రమంగా దోచేస్తే చూస్తూ ఊరుకునేది లేదు



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** ప్రజా ధనాన్ని అక్రమంగా దోచేస్తుంటే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. మాతినవారిపాళెం నుండి సర్వాయపాళెం వెళ్లే సిసి రోడ్డు నాసిరకం నిర్మాణాల్ని పరిశీలించి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రామ సర్పంచ్‌తో మాట్లాడి నాణ్యతతో రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీ మాతినవారిపాళెం ప్రాథమిక పాఠశాలలో ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా మాలేపాటి సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. తోటల్లోని మట్టి, సముద్రపు ఇసుకతో నాసిరకంగా రోడ్డు నిర్మాణాన్ని చూసిన మాలేపాటి, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, టిడిపి నాయకులు సందు వెంకయ్య, మన్నెం రామయ్య, మన్నెం తిరుపతిలు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే సర్పంచ్ ఇస్సారపు యానాదితో మాట్లాడారు. సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయని నాణ్యత లోపం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. వెంటనే నాసిరకం పనులు నిలిపివేసి పది కాలాలు గ్రామస్తులు రాకపోకలు సాగించేలా నాణ్యతాపరమైన రోడ్డును నిర్మించాలని కోరారు.నాసిరకపు నిర్మాణాల్ని అడ్డుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగాన్ని సహించేది లేదని మాలేపాటి తీవ్ర స్థాయిలో మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.

**తుళ్ళూరు స్వాములపై పోలీస్ కేసు...**

నాసిరకం రోడ్డు నిర్మాణాల్ని ప్రశ్నించినందుకు ఎంపిటిసి జంపాని శ్రీనివాసులపై ఫోన్‌లో దుర్భాషలాడిన అల్లిగుంటపాళెం తుళ్ళూరు స్వాములపై కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు.

## కెజిబివిలో ఘనంగా సరస్వతీపూజ

**అనుమసముద్రంపేట, మార్చి6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు సోమవారం సరస్వతీపూజా కార్యక్రమాన్ని ఎంఇఒ జ్యోతి , ప్రిన్స్‌పల్ శ్రీలక్ష్మిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరస్వతీదేవికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలకు ఆత్మకూరు బిఎస్‌ఆర్ హాస్పటల్ అధినేత డాక్టర్ షకీలా మైక్‌సెట్‌ను బహూకరించారు. 10వ తరగతి విద్యార్థులకు హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు ప్యాడ్లు అందజేశారు. కెజిబివి తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ ఎల్.దివ్య ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరిక్ష ప్యాడ్లు అందజేశారు. ఈకార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది మాజీ ఉపాధ్యాయుడు , ఆత్మకూరు రెడ్‌క్రాస్ చైర్మెన్ షేక్ సాధిక్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల్ని మందలించిన డిఇ

**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** కావలి పట్టణ నమస్కార్ సెంటర్‌లో విద్యుత్ శాఖ అధికారులకు తెలియకుండా ప్రైవేట్ వ్యక్తులు క్రైన్ సహాయంతో ప్లెక్సీ మిషన్‌ను షాపులో పెట్టే క్రమంలో విద్యుత్ లైన్లు తెగిపోవడం జరిగింది.దీంతో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలకు అసౌకర్యం కలిగింది. విషయం తెలుసుకున్న కావలి ట్రాన్స్‌కో డిఇ విజయ్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన వెంటనే ఇన్‌చార్జ్ ఎఇ వై.వసంతరావును సంఘటన ప్రదేశానికి పంపారు. ఎఇ వసంతరావు ప్రైవేట్ ఎలక్ట్రిల్ కార్మికుల్ని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. విద్యుత్ శాఖ అనుమతి లేకుండా ఎవరైనా ఎలక్ట్రికల్ స్తంభాలు ఎక్కి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు.

# అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యం



**ముత్తుకూరు, మార్చి6, ప్రభాతవార్త** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యం అని వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు.సోమవారం ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలో గడపగడపకు కార్య క్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాటల మనిషి అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతల మనిషి అన్నారు.వైసిపిపై దుష్ప్రచారం చేసేందుకు టిడిపి వారు ఎలాంటి పన్నాగం పన్నినా ప్రజలు గమనించి వైసిపికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో వేలకోట ్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.ఒక్క బ్రహ్మదేవం పంచాయతీ పరిధిలో 11కోట్లుతో అభివృద్ధి పనులు చేశామన్నారు.నియోజకవర్గంలో గ్రామీణప్రాంతాల్లో ఎక్కడికి వెళ్లిని మట్టిరోడ్డు అనేది లేకుండా సిమెంటు రోడ్లు, డ్రైన్లు,కాలువలు కల్పించామన్నారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.రైతులు పండించిన ధాన్యా నికి గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుం దన్నారు.అభివృద్ధి సంక్షేమంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజీ పడటంలేదని ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ ఆయనను శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి,ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పీటీసీ వెంటక రమణయ్య, సర్పంచులు సుధాకర్, ఆలపాక సీనయ్య,కోఆప్షన్ సభ్యులు జమీల్,మాజీ కోఆప్షన్ సభ్యులు బషీర్,దేవస్థానం చైర్మన్ సుబ్రహ్మణ్యం,నాయకులు అగ్ని,మారు సుధాకర్‌రెడ్డి, శివప్రసాద్,శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు




**నెల్లూరు అర్బన్, మార్చి6, ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల పరిశీలకులు ఎన్‌హెచ్ కాటమనేని భాస్కర్,ప్రత్యేక అధికారులు కోనా శశిధర్ పేర్కొన్నారు.సోమవారం నెల్లూరులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై జిలా ్ల ఉన్నతాధికారులు,సిబ్బందితో ప్రత్యేక సమావేశమైయ్యారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని తిక్కనప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.శిక్షణా కార్యక్రమాన్ని కూడా వారు పరిశీలించారు.అనంతరం కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు జిల్లా ఎస్పీ విజయరావుతో కలిసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పరిశీలకులు కాటమనేని భాస్కర్,కోనా శశిధర్లు ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయుల ఎన్నికల పరిశీలకులు కోనా శశిధర్‌మాట్లాడుతూ ఎన్నికల విధులను గురించి వివరించారు.పోలింగ్ నిర్వహణ పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని వీరింతా ఎన్నికల సంఘ మార్గదర్శకాలను పాటించాల్సి ఉందన్నారు.శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ గురించి పరిశీలకులకు అందించిన ఆదేశాలను బాధ్యతాయూతంగా పాటించాలన్నారు.అలాగే పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎస్‌హెచ్ కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.మైక్రో పరిశీలకులు కీలకంగా వ్యవహరించాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తితే వెంటనే పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ పోలింగ్ రోజున తొలిగంట నుంచి చివరి నిమిషం వరకు పరిశీలకులు క్షుణంగా పరిశీలించాలన్నారు.నకిలీ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రిటర్నింగ్‌అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలకులతో మాట్లాడి సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా పిడి సాంబశివారెడ్డి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విజయరావు,జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, నగరపాలక సంస్థ కమీషనర్ హరిత,ఏఎస్పీ హిమవతి,జిల్లా రెవెనూ ్య అధికారిణి శ్రీమతి వెంకటనారాయణమ్మ,నుడా వీసి పి.బాపిరెడ్డి,జడ్పీ సీఈవో చిరంజీవి,డిఆర్‌డిఎ,డ్వామా పిడీలు సాంబశివారెడ్డి,వెంకటరావు,శ్రీనివాసులు,వెంకటయ ్య,శ్రీకాంత్,ప్రతీప్‌కుమార్,ఇతర అధికారులు ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మీకాంత స్వామి (విష్ణాలయం) ఆలయ ఆవరణలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రీ లక్ష్మి జయంతి మహోత్సవ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం అనుజ్ఞ, పుణ్యాహం, క్షీరాభిషేకం, విశేష శ్రీసూక్త హోమం, విశేషారాదన, కుంభావాహన, అర్చన, నివేదన, హారతి, తీర్ధ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం విశేష అలంకరణ, విశేష శ్రీ సూక్త హోమం, చతుర్వేద మంత్ర పారాయణ, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ఊంజల్ సేవ, నివేదన, హారతి, తీర్ధ ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రామాచార్యులు మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుంచి 8వ తేది వరకు మూడు రోజుల పాటు శ్రీ లక్ష్మి జయంతి మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. భక్తులు ఈ వేడుకలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వేంకట మల్లికార్జున కృష్ణమోహన్ దంపతులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వేడుకలు జరిగాయి.

## వంతెన సాధన కోసం త్వరలో జలదీక్ష



**నెల్లూరు(హారనాథపురం), మార్చి6, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ పొట్టేపాలెం కలుజుపై వంతెన సాధనకోసం త్వరలో 9గంటలపాటు జలదీక్ష చేపడతామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.నెల్లూరు రూరల్ 34వ డివిజన్‌లో గుంటూరు శ్రీధర్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనతోపాటు ఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కూడా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15నెలల రాజ్యాధికారాన్ని వదులుకుని బయటకు వచ్చిన తనకు ప్రజలు అండగా ఉండాలని కోరారు.9ఏళ్ల అధికారం ఉన్నా,లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉన్నాననిగుర్తుచేశారు.ఇప్పుడు కూడా ప్రజల్లోనే ఉన్నానని వారి మధ్య ఉంటూ సమస్యలపై పోరాటం చేస్తానని చెప్పారు.

## సంగం హైస్కూల్‌ని పరిశీలించిన డిఇఒ



**సంగం మార్చిర 6 ప్రభాతవార్త** సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ గంగాభవానీ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని క్లాస్‌లలోకి వెళ్లి విద్యార్ధులతో మాట్లాడారు. పదోతరగతి విద్యార్ధులకు పరిక్షల గురించి ఆమె పలుసూచనలు చేశారు. పరిక్షల విషయంలో భయాందోళన చెందవద్దని తెలిపారు.జిల్లాలో పురోగామి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యార్ధుల ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.జిల్లాలో 31 వేల 6 వందల మంది పరీక్షలు వ్రాయబోతున్నట్లు తెలిపారు. ఏఫ్రిల్ 3 వ తేది నుండి పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంఇఒ జానకిరామ్,ప్రధానోపాధ్యాయులు మాలా ్యద్రి పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు



**నెల్లూరు అర్బన్, మార్చి6, ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేశారు.ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు నియోజకవర్గాల ఉపాధ్యాయులు,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విధులకు హాజరైయ్యే ప్రభుత్వఉద్యోగుల కోసం ఈ ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.సోమవారం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన సూక్ష్మపరిశీలకుల శిక్షణకు హాజరైన ఎన్నికల సిబ్బందికి ఈకేంద్రం చూపించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి అనే విధానాన్ని ఈ కేంద్రంలో తెలియజేశారు.ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు,ఎస్పీ విజయరావు,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,నోడల్ అధికారులు వెంకటరావు,శ్రీనివాసులు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9న నెల్లూరులోని విఆర్‌పిజి కళాశాల ఆవరణలో ఎన్నికల శిక్షణకు హాజరైయ్యే సిబ్బంది కోసం మరో నాలుగు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# పన్నుల వసూళ్లపై నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి6, ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి,కుళాయి,డ్రైన్లు,ఖాళీస్థలం,వాణిజ్య ప్రకటనల పన్నులతోపాటు ప్రతి ఇంటి నుంచి యూజర్ చార్జీల వసూళ్లకై నిర్ధేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని కమీషనర్ హరిత ఆదేశించారు.నగరసంస్థలోని అన్ని విభాగాల అధికారులతో కమీషనర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలని సూచించారు. కార్పొరేషన్ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్‌ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన కల్పించి అందరిని లైసెన్స్ పరిధిలోని తీసుకురావాలని శానిటేషన్ విభాగ అధికారులు ఆదేశించారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ప్రణాళికా బద్ధంగా చెత్తను సేకరించాలని అలాగే యూజర్ చార్జీలు వసూళ్లు చేయాలని కోరారు. సచివాలయాల వారీగా పన్నుల లక్ష్యాలను నిర్ధేశించిన మేరకు వసూలు చేయాలని ఆమె సిబ్బందిని కోరారు. నగరంలో వివిధ యాడ్ ఏజెన్సీలు పన్నుల బకాయిలను వసూలు చేయాలని దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచే విధంగా అధికారులు,సిబ్బంది ప్రయత్నించాలని చెప్పారు.నగరపాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా సూచించాలని చెప్పారు.భారీ హోర్డింగ్స్ ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇది ఏజెన్సీల బాధ్యతని చెప్పారు.రీసర్వే పనులను సచివాలయాల వారీగా పూర్తిస్థాయిలో జరగాలన్నారు.అలాగే రికార్డులు కూడా జాగ్రత్త పరచాలని సూచించారు.నగరంలో అన్ని డివిజన్లు వీధి కుక్కల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఇందుకోసం ఫిర్యాదులు సేకరించేందుకు ప్రజలు 9553219996 అనే నెంబర్ వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కమీషనర్ వెల్లడించారు.పన్నుల వసూల్లో సచివాలయ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే వారితోపాటు సిబ్బందికి కూడా షోకాజ్‌నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటి కమీషనర్ చెన్నుడు,అన్ని విభాగాలఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సనగిరి కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి



**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని దళితవాడలో సోమవారం సనగిరి ప్రభుదాస్ కుటుంబాన్ని కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఇటీవల ప్రభుదాస్ దంపతుల కుమారుడైన సనగిరి కిషన్‌కుమార్ తాటిచెట్లపాళెం సముద్ర తీరాన ప్రమా దవశాత్తు మృతి చెందడం తెలిసిందే. కుటుంబ సభ్యులు వారి కుమారుడ్ని కోల్పోవడం దురదృష్టకరమని వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆత్మస్థైర్యం కోల్పోకుండా నిబ్బరంగా వుండాలని కోరారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు,బుర్రి వెంకట్రావు, సనగరి వెంకట్రావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక పోటీ విజేతకు సత్కారం

**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని యన్నాబత్తిన భావన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక పోటీలో ద్వితీయ స్థానం సాధించినందుకు ఆ విద్యార్థినిని సోమవారం కాంద్ర సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో భావన జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షిస్తూ పది వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్‌ఠాగూర్, చెంచులక్ష్మి, సతీష్‌నాయుడు యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, బాలశైలజ, సాదనాల మాధవ, పీట్ల ప్రత్యూష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపు కోసం బిజెపి ప్రచారం

**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు, చెంచులక్ష్మీపురం గ్రామాలలో బిజెపి పట్టభద్రుల అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి గెలుపు కోసం మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ యు.యు.కబర్డీ, సి.వి.సత్యం, మండల పార్టీ నేతలు చప్పిడి రవి, గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి సూర్యం, వింజమూరు మాధవ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దులూరి ప్రసాద్‌రావు తండ్రి మద్దులూరి మోహన్‌రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి సోమవారం ప్రారంభించారు. భక్తుల కోసం ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ కార్యకర్త యం.మాలకొండారెడ్డి, మెడికల్ ఆఫీసర్ పాండురంగనాథ్, ఉపాధ్యాయులు విజిత, ఆచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ



**కావలి రూరల్, మార్చి 6 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి వెంగళరా వునగర్‌లోని సంస్థ కార్యాలయంలో సోమవారం దాత మానస ముగ్గురు నిరుపేద ఒంటరి మహిళలకు పది వేల రూపాయలు విలువ చేసే గృహోపకరణాలు అందజేశారు. అలాగే కావలి ఇందిరానగర్‌లో అనారోగ్యంతో మంచానికే పరిమితమైన ఇంగిలాల ప్రాంచీజ్, కావేరిగుంట సమీపంలో రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్న వృద్ధ అంధ యాచకుడు మేకల కనయ్యలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. అదే ప్రాంతంలో వున్న పేదలకు తినుబండారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ నేటి దాత మానస మేకల కనయ్యను దత్తత తీసుకొని కొన్ని నెలలుగా ప్రతి నెల నిత్యావసర వస్తువులు, నగదు అందజేస్తున్నారన్నారు. ఈ నెల నుండి ఇంగిలాల ప్రాంచజ్‌ను కూడా దత్తత తీసుకొని ప్రతి నెల నిత్యావసర వస్తువులు అందజేయడం సంతోషంగా వుంద న్నారు. ముగ్గురు ఒంటరి మహిళలకు పది వేల రూపాయలు విలువ చేసే గృహోపకరణాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా దాత మానసకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త** : కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉన్న ఐదు పోలింగ్ మూత్‌లను ఈ నెల 13న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏరానపటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించి అన్ని ఏరానపట్లు పూర్తిచేయడం జరిగిందని, తహసీల్దారన ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు తెలిపారు. కోవూరులోని బాలికోన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సోమవారం వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి ఒక పోలింగ్ బూత్, పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 4 పోలింగ్ బూత్‌లను ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## మాట తప్పడం జగన్ నైజం

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** మాట తప్పడం మడమ తిప్పడం జగన్‌మోహన్‌రెడ్డికి అలవాటేనని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు ఆరోపించారు. సోమవారం నగరంలోని టీడీపీ ధర్మవరం ఆధ్వర్యంలో 47వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం.గణేష్‌కుమార్ అధ్యక్షతన టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని నగరంలోని సవరాలవీధి, కంసాలివీధి, గుప్తా పార్కు సెంటర్, నారాయణరావు పేటలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేసి.భాస్కర్, నీలిమ, సరోజనమ్మ, వినయ్‌సింగ్, ఏజజ్, రెహమాన్, టి.శ్రీనివాసులు, వి.చంద్ర, రమేష్, సిద్ధకళ, చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర్లు, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్దుల్ని గెలిపించాలని మాలేపాటి ప్రచారం

**కావలి రూరల్, మార్చి 6 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీ మాతినవారిపాళెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులను మాలేపాటి కలిసి ఎమ్మెల్సీ పట్టభద్రుల టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్కు చినరమణారెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపిటిసి జంపాని శీనయ్య, నాయకులు సందు వెంకయ్య, మన్నెం రామయ్య, మోర్ల శీనయ్య, మన్నెం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పాత రిపోర్టులు తప్పక తీసుకురావాలి



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త** : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శారీరక వికలాంగులకు సంబంధించి సదరం కార్యక్రమంలో సోమవారం 15 మందికి వికలాంగత్వ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఫిజియోథెరపిస్ట్ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరం కార్యంపుకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు ఆరోగ్య కేంద్రానికి వచ్చే సమయంలో వారికి సంబంధించిన పాత రిపోర్టులను తప్పక తీసుకురావాలన్నారు.

## రాష్ట్ర సహకార భారతి నూతన కమిటీ ఏకగ్రీవం



**లేగుంటపాడ(కోవూరు), మార్చి 6 ప్రభాతవార్త** : కోవూరులోని లేగుంటపాడు గ్రామం సమీపంలో ఉన్న ప్రగతి యువకేంద్రం ఎఫ్‌పీవోలో ఆంధ్రప్రదేశ్ సహకార భారతి రాష్ట్ర ద్వితీయ సమ్మేళన కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సహకార భారతి రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా అద్దూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గునుపాటి భూపేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా టి. జానకిదేవి, కార్యదర్శిగా రాజేష్, సభ్యులుగా పి. గంగాధర్, పీఎన్ జనార్థన్‌సాహా, వరప్రసాదిని, పద్మావతి, కోశాధికారిగా జె. శ్రీనివాస్, ఫిషరీస్ సెల్ ప్రముఖ్ అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన కమిటీని మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ డ్రాఫ్ట్ పబ్లికేషన్



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం ఎంపీటీసీ స్థానానికి త్వరలో జరగనున్న ఎన్నికలకు గానూ సోమవారం ఓటర్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. దీనికి సంబంధించి సోమవారం ఆయన పోతిరెడ్డిపాలెంలోని గుంటకట్ట, చంద్రశేఖరపురం గిరిజన కాలనీలోని పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించారు. మొత్తం ఎంపీటీసీ స్థానానికి 2089 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1010, మహిళలు 1079 అన్నారు. దీనికి సంబంధించి నోటీస్ బోర్డులో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు.

## గీతాంజలి ట్రస్టు ద్వారా 1500 వాటర్ బటిళ్లు పంపిణీ




**(గంగవరం)కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి గీతాంజలి చారిటబుల్ ట్రస్టు ద్వారా 10వ తరగతి విద్యార్థులకు 1500 వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడం జరిగిందని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్‌వీ ఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ గీతాంజలి చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక బాధ్యతలో భాగంగా కోవూరు బుచ్చిరెడ్డిపాలెం గురుకుల పాఠశాలల్లో వాటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిథులు పి. అనిల్‌కుమార్, వెంకట్, ఎస్‌కే ఆవేజ్, తదితరులు ఉన్నారు.


## పనిచేసే వారినే గెలిపించాలి

**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త** : తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ సర్పంచ్ టి. అశోక్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి సూచనల మేరకు పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీకాంత్‌కు వేసి గెలిపించాలన్నారు. పనిచేసే వారికి పట్టం కడితే శాసనమండలిలో వారు కృషి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వై. నాగరాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ జహంగీర్, మాజీ సర్పంచ్ ఏ. కృష్ణప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవీంద్రరెడ్డి, నేతలు వాహీద్, శివప్రసాద్ ఆచారి, ఆదిశేషారెడ్డి నాగరాజు, అంకయ్య, తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులారా ఆలోచించండి ఓటు వేయండి

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్క నిరుద్యోగి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును శ్రీకాంత్‌కి వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి కోరారు. సోమవారం నగరంలోని 7వ డివిజను పరిధిలోని లక్ష్మీపురం ప్రాంతంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కోటంరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి రద్దుకి ప్రయత్నించిన వైసీపీ ప్రభుత్వానికి ఓటును అడిగే హక్కు ఎక్కడ ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పాలన గాడిలో లేదని, దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలన్న చందాన అధికారం ఉండగానే దోచుకుంటున్నారని శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. ఏపీ ప్రజలు సిగ్గు తలదించుకోనేలా రాష్ట్ర పరిస్థితులు ఉన్నాయన్నారు. నాయకులు కువ్వారపు.బాలాజీ, దాసరి.వేణుగోపాల్, మన్నెం.కిరణ్, కేసీ.నాయుడు, రాకేష్, దినేష్, కార్తీక్, సునీల్, బుజ్జయ్యనాయుడు, రంగయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవస్థాపక అవగాహన



**సంగం మార్చి 6 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి స్టూడెంట్స్ వారిచే గ్రామీణ వ్యవస్థాపక అవగాహన అభివృద్ధి యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యమ్రంలో భాగంగా వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సురేఖా, కో ఆర్డినేటర్ ఓభయ్యా, విజయ్‌కుమార్‌నాయక్, గ్రామ ప్రజలు వాలింటర్లు పాల్గోన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించండి

**సైదాపురం, మార్చి6, ప్రభాతవార్త** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు రాయలసీమ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపిపి పొలుగోటి పెంచలమ్మ కోరారు. మండలంలోని కలిచేడుసచివాలయం ప్రభుత వ్ం పాఠశాలల్లో గ్రామసర్పంచ్ ఎస్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 13న జరుగనున్న ఎమె ్మల్సీ ఎన్నికల్లో శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞపి్త చేశారు. ఆమెవెంట సచివాలయ కన్వీనర్ గుమ్మడి వీరాస్వామి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## హోలిరోజున అండర్-17 ఓపెన్ బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు



**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** హోలీరోజున కోవూరులోని శ్రీచైతన్య స్కూల్‌లో ఈనెల 7 వ తేది అండర్ 17 ఓపెన్ మరియు బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన నెల్లూరు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి మస్తాన్‌బాబు తెలిపారు. పుట్టిన తేది నుండి ఒక సంవత్సరం లోపు రిజిష్టర్ చేసిన జనన ధ్రువీకరణపత్రం ఖచ్చితంగా సమర్పించాలని ఆయన తెలిపారు. 9848147889ని కి ఫోన్ చేసి పూర్తి స్థాయిలో సమాచారం తెలుసుకోవాలని అన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కారానికి శ్రీకాంత్ పోరాటం

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** నిరుద్యోగులారా మీ సమస్యలపై పోరాడాలంటే టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక.అనూరాధ కోరారు. సోమవారం నగరంలోని ఎమ్మార్వో కార్యాలయ ప్రాంతంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులు సమస్యలు పరిష్కారం కావాలంటే టీడీపీకి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సుశీలమ్మ, శ్రీదేవి పలు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్ధుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేద్దాం

**నెల్లూరు(హరనాథపురం, మార్చి6, ప్రభాతవార్త** మార్చి 13వ తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్ధులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిల విజయం కోసం వైసిపి నేతలందరూ సమిష్టిగా పనిచేయాలని ఎంపీ, నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌చారి్జ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో అత్యధిక ఓట్లు రూరల్ నియోజకవర్గంలో ఉన్నాయని, కార్పొరేటర్లు, వైసిపి నేతలు, గృహసారథులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభ్యర్ధులను గెలిపించేలా కృషి చేయాలని కోరారు. రూరల్‌లో రోడ్లు, డ్రైన్లు తదితర పనులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయడైరీ చైర్మన్ కొండ్రరెడి్డ రంగారెడ్డి, 17, 18, 19డివిజన్ల రథసారథుల కార్పొరేటర్ సుధాకర్, సమన్వయ కర్తలు పచ్చా రవి, నారాయణ, వంశీ, కార్పొరేటర్లు అశోక్‌నాయుడు, బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, ఎం.గౌరి, సత్తార్, ఒరిస్సా శ్రీనివాస్‌రెడ్డి, ఇరుకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ ఆర్ఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై టి.డి.పినేత దాడి



**జలదంకి, మార్చి6, ప్రభాతవార్తః** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతి తెలుగుదేశంనేత కొల్ల రాధాకృష్ణ అదేపంచాయతీ కిచెందిన కర్కోలుళెంలో కోతమిషన్ నడుపుతున్న గోగుల మదన్‌పై ఆదివారం దాడిచేసి గా యపరచాడు. బాదితుని కదనంమేరకు వివరాలు ఇలా వున్నాయి. పంచాయతి పరిదిలోనిపొలాలలో కోత మి షన్ తనపొలంలోని పైరు కోయాలని రాదాకృష్ణ డిమాండ్‌చేశాడు. ముందు వప్పందం ప్రకారం రైతుల కోతలు పూర్తయిన అనంతరం కోస్తానని బాదితుడు టి.డి.పినేతకు సర్దిచెప్పబోయాడు అయితే సదరునేత దానికి ఒప్పుకోకుండా మొండిగా వ్యవహరించి తనపొలంలోని పంటను కోయాల్సిందేనని భీష్మించుకున్నాడు దానికి నిరాకరించడంతో రాదాకృష్ణ మిషన్ డ్రైవర్‌ను అసభ్యపదజాలంతో దూషించాడు. ఇదేమని ప్రశ్నిం చినందుకు మదన్‌పై ఒక్కసారిగ దాడిచేశాడు. దాడికిగురైన బాదితుడు కావలి ఏరియావైద్యశాలలో చికిత్స పొందాడు. ఈమేరకు ఆదివారం రాత్రి జలదంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. ఈసంఘటనపై పోలీసులను వివరణకోరగ బాదితుడినుంచి తమకు ఫిర్యాదు అందిందని విచారణచేసి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



**ఉదయగిరి మార్చి 6 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని జడ్‌పి హైస్కూల్ గ్రౌండ్ నందు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో వాలిబాల్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్‌కి నెల్లూరు, ప్రకాశం, కడప, జిల్లాల స్థాయిలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కి ముఖ్య అతిధిగా కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువతలో క్రీడాస్ఫూర్తి ఉండాలని క్రీడలు ఎక్కడ జరిగినా ప్రోత్సహించడానికి ఎప్పుడు ముందుంటానని తెలిపారు. క్రీడలను తిలకించడానికి వచ్చిన ఉదయగిరి తెలుగుదేశం పార్టీనేతలు కాకర్ల సురేష్‌నుఘనంగా సన్మానించారు. ఈ పోటీలలో ప్రధమస్దానం పొందిన వారికి 25 వేల 116 బహుమతి మరియు ట్రోపిని కాకర్ల సురేష్ అందిం చారు. ఈకార్యక్రమానికి చుట్టుపక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున క్రీడాకారులు తరలివచ్చారు.

## కలెక్టర్‌ను అభినందించిన ఏఆర్‌డి బషీర్



**నెల్లూరు అర్బన్, మార్చి6, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు ప్రతిష్టాత్మకమైన సిబిఐపి జాతీయ పురస్కారంఅందుకున్న సందర్భంగా ఏఆర్‌డి బషీర్ సోమవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభి నందించారు. దర్గామెట్టలోని కలెక్టర్ బంగ్లాలో అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.బషీర్ కలెక్టర్ చక్రధర్‌బాబును కలిసారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని కేంద్ర మంత్రివర్యులు చేతుల మీదుగా గత శుక్రవారం కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా పురస్కరించుకుని బషీర్‌కలెక్టర్ చక్రధర్‌బాబును శాలువా కప్పి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుండి అభివృద్ధికి కృషి చేస్తున్నారని బషీర్ పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం , ప్రజ లు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులను కూడా సమన్వయం చేసు కుని అభివృద్ధికి కలెక్టర్‌చొరవ తీసుకోవడం ప్రశంసనీయమన్నారు.

## రైతులకు కళ్ళజోళ్ళు పంపిణీ



**సైదాపురం, మార్చి6, ప్రభాతవార్త** మండలపరిధిలోని రామసాగరం గ్రామంలో కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియా విజన్ ఇన్సిటూ ్యట్‌వారి సహకా రంతో నిమ ్మ,పాడి రైతులకు సోమవారం కళ్ళజోళ్ళు అందజేశారు. సర్పంచ్ ముతు్త కూరు వెంకట రత్తమ్మ చేతులమీదుగా కళ్ళ జోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొది్ద రోజుల క్రితం సమ సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించామని, దూరపు చూపు లోపం ఉన్న వారిని గుర్తించి ఈ కళ్ళజోళ్ళు అందజేస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి చెందిన కనుపూరు శ్రీనివాసు లు, ఏ ఎన్ఎం ఆదిలక్ష్మీ, ఆశావర్కర్లు మంజుల, అంగన్వాడీ టీచర్ మహాలక్ష్మీ, సీన య్య, మస్తాన మ్మ, గో పాల్, మస్తానయ్య, రైతులు హాజరైయ్యారు.

## జీతాలు కూడా ఇవ్వలేని వైకాపా ప్రభుత్వం

**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో టిడిపి ఎఎంఎల్‌సి ఎన్నికల ప్రచార కార్యమ్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు నాయకులు, కార్యకర్తలు కంచెర్ల శ్రీకాంత్ గెలుపు ద్యేయంగా పనిచేయాలని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు రిక్తహస్తాలేనని అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి దానిని విస్మరించారని అన్నారు. నిరుదో ్యగులు ఉద్యోగ అవకాశాలు లేక నిరాశ చెందారని విమర్శించారు. యువత ఇతరరాష్ట్రాలకు ఉద్యోగ అవకాశాలు వెతుకుంటు తరలిపోతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెల జీతాలు సక్రమంగా ఇవ్వలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైసిపి నాయకుల పుణ్యమా అని రాష్ట్రంలో ఉన్న కంపెనీలన్ని ఇతర రా ష్ట్రాలకు తరలిపోతున్నాయని అన్నారు. అనంతరం రాష్ట్ర రైతు అద్యక్షులు మారెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు కంచెర్ల శ్రీకాంత్‌కు మొదటి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈఎన్నికలలో కంచెర్ల శ్రీకాంత్ గెలుపు తద్యమని అన్నారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెములకు కృష్ణ చైతన్య, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డిజిల్లా బిసి సంఘం నాయకులు బత్తలహరికృష్ణా, మినగల్లు సురేష్‌రెడ్డి, నాయకులు కాగులుపాడు శంకర్, ఉమయ్యస్వామి, పెంచలయ్య, బొమ్మసుబ్బారెడ్డి, కోటి, మహేష్, మల్లారెడ్డి, భాస్కర్ , మహేంద్ర, జూగుంట కళ్యాణ్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

